www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023
5
పశ్చిమ గోదావరి

ఉప కారాగారంలో జడ్జి తనిఖీలు

భీమవరం: పట్టణంలోని ప్రత్యేక ఉప కారాగారాన్ని ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలను, ఆహార పదార్థాలను, జైలు ప్రాంగణాన్ని పరిశీలించారు. మురుగునీటి గుంటలు లేకుండా చూడాలని ఆదేశించారు. డిసెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ముద్దాయిలు ఉపయోగించుకోవాలని కోరారు. ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.సుధీర్, జైలు విజిటింగ్ లాయర్ బి.లోకేశ్వరరావు, ప్రత్యేక ఉప కారాగారం పర్యవేక్షణాధికారి డి.వెంకటరెడ్డి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న జడ్జి సురేష్ బాబు

అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా అందని వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ
నెలలో 25 రోజులకుగాను సగం రోజులే సరఫరా
పిల్లలకు ఆహారం పెట్టేందుకు అంగన్‌వాడీలు నానావస్థలు
రెండు జిల్లాల్లో దాదాపు 50 వేల మందికిపైగా చిన్నారులు
కేంద్రాల అద్దె బకాయిల చెల్లింపులోనూ నిర్లక్ష్యమే

చిన్నారులకు ఆహారం అరకొరే..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆహారం సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరా అస్తవ్యస్తంగా మారినా అడిగే నాథుడే లేకుండాపోయాడు. దీంతో చిన్నారులకు ఆహారం పెట్టేందుకు అంగన్‌వాడీలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పూర్వ ప్రాథమిక విద్య అందించడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఆరేళ్ల పిల్లలను చేర్చుకుంటున్నారు. ఏలూరు జిల్లాలో పది ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా వీటి పరిధిలో 2,289 వరకూ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో మూడు నుంచి ఆరేళ్ల వయస్సు గల పిల్లలు 30 వేల మందికిపైగా ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఏడు ప్రాజెక్టుల పరిధిలో 1,662 కేంద్రాలు ఉండగా 20 వేల మందికిపైగా చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు ఉదయం తొమ్మిది గంటలకు కేంద్రానికి వచ్చి సాయంత్రం నాలుగు గంటల వరకూ ఉంటారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణలో భాగంగా ఆహారం అందిస్తున్నారు.

నెలలో 25 రోజులకు సరిపడా ఆహారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉండగా 15 నుంచి 20 రోజుల్లోపు వరకే సరఫరా చేస్తున్నారు. దీంతో మిగిలిన రోజుల్లో చిన్నారులకు ఆహారం పెట్టేందుకు అంగన్‌వాడీ ఉద్యోగులు నానావస్థలు పడుతున్నారు. పక్క కేంద్రాల్లో ఉంటే తెచ్చుకోవడం, లేకపోతే ఇంట్లో సరుకులు తీసుకెళ్లి వంటచేసి పెట్టడం చేయాల్సి వస్తోంది. చాలా నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా ఎక్కడా అధికారులు పట్టించుకోవడం లేదు. గట్టిగా మాట్లాడితే గర్భిణులకు ఇచ్చే ఆహారం తగ్గించి చిన్నారులకు సర్దుబాటు చేయాలన్నట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. తాము ఇండెంట్ సక్రమంగానే పెడుతున్నామని అధికారులు చెప్పడం మినహా చర్యలు మాత్రం లేవు. అరకొరగా సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు మాత్రం లేకుండాపోయాయి. సంపూర్ణ పోషణ ఆహారం నెలలో పాతిక రోజులు కూడా అందించకపోతే చిన్నారులకు ఏవిధంగా పోషకాహారం అందుతుందో ప్రభుత్వం, అధికారులు చెప్పాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి ఆహార సరఫరా నుంచి భవనాలకు అద్దె చెల్లించే వరకూ అంతటా తీవ్ర నిర్లక్ష్యం తాండవిస్తున్న పరిస్థితి ఉంది.

అద్దె బకాయిలు ఇవ్వరు.. బెనిఫిట్స్ అందించరు

రెండు జిల్లాల్లోనూ అత్యధిక అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గ్రామాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ ప్రాతిపదికన అద్దె చెల్లించాల్సి ఉంది. అద్దె రూ.రెండు వేల నుంచి రూ.ఐదు వేల వరకూ ఉంది. చాలాకాలంగా భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. యజమానుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులకు తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతోంది. ఇవేమీ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.50 వేల సొమ్ము సైతం ఇవ్వని దుస్థితి నెలకొంది. అంగన్‌వాడీలు ఉద్యోగ విరమణ పొందాక కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా ఆన్‌లైన్‌లో చూపించడంతో ప్రభుత్వ పథకాలు ఏవీ అందకుండా పోతున్నాయి. దీంతో అంగన్‌వాడీ కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ

సోమవారం : అన్నం, దోసకాయ పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, పాలు
మంగళవారం: పులిహోర, టమోటా పప్పు, కోడిగుడ్డు, పాలు
బుధవారం : అన్నం, ఆకుకూర పప్పు, కోడిగుడ్డు, పాలు
గురువారం : అన్నం, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, కోడిగుడ్డు, పాలు
శుక్రవారం : అన్నం, బీరకాయ లేదా సొరకాయ, మునగాకు లేదా పాలకూర, ఉడికించిన కోడిగుడ్డు, పాలు
శనివారం : వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, కోడిగుడ్డు, పాలు

సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపు మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విజయవాడలో ఈ నెల 27, 28 తేదీల్లో చేపట్టిన మహాధర్నాలో రెండో రోజు మంగళవారం పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నేతలు

సిఎం జగన్‌చే వర్చువల్‌గా సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సరిపల్లిలో రూ.61 కోట్లతో నిర్మించ తలపెట్టిన 132/33 కెవి సబ్ స్టేషన్‌కు సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరదరాజపురం 33/11 సబ్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన సభా వేదిక వద్ద కలెక్టర్ పి.ప్రశాంతి, ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో గణపవరం, నిడమర్రు, అత్తిలి మండలాల్లో 15 వేల మంది వినియోగదారులు లబ్ధి పొందుతారన్నారు. అనంతరం సభా వేదిక పక్కన ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్, ఎంఎల్ఎ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు వి.జె.రాజా, వి.శ్రీధర్, బి.రామకృష్ణ, బి.గోపాల్, పి.సునీల్, కెఎస్ఎన్.ప్రసాద్, భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసరాజు, తహశీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి, సర్పంచులు మద్దాల రత్నకుమారి, గుర్రం సుబ్బారావు, ఎంపిటిసి మద్దాల నాగేశ్వరరావు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్, ఎంఎల్ఎ

క్రీడాకారులంతా పేర్లు నమోదు చేసుకోవాలి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమె జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలిసి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, క్రీడల ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాన్ని డిసెంబర్ 15 నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహిస్తోందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నియోజకవర్గస్థాయిలో రూ.35 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేస్తారన్నారు. జిల్లాస్థాయిలో రూ.60 వేలు, రూ.30 వేలు, రూ.10 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షలు చొప్పున నగదు బహుమతి అందజేస్తారని వివరించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నియోజకవర్గస్థాయిలో రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, జిల్లాస్థాయిలో రూ.35 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.2 లక్షలు, రూ.1.50 లక్షలు అందజేస్తారని తెలిపారు. పేర్ల నమోదు కార్యక్రమాన్ని వచ్చే మూడు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ బి.శివన్నారాయణరెడ్డి, భీమవరం, నరసాపురం ఆర్‌డిఒలు బి.శ్రీనివాసులురాజు, అచ్యుత్ అంబరీష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ మెహర్రాజ్, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి కెసిహెచ్.అప్పారావు, డిపిఒ జివికె.మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు పాల్గొన్నారు.

క్రికెట్ బ్యాట్‌తో కలెక్టర్ ప్రశాంతి

15 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లాలో జనవరి నాటికి 15 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో పేదల ఇళ్ల నిర్మాణంపై చేపట్టిన మెగా క్యాంపెయిన్‌పై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. రెండో విడతగా ఫిబ్రవరిలో గృహ ప్రవేశాలు జరుపుకోవడానికి సన్నద్ధం కావాలన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిలో జిల్లా ముందంజలో ఉండేటట్లు అధికారులు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, స్టీలు, ఇసుక సిద్ధంగా ఉన్నాయని, బ్రిక్స్ సమకూర్చుకోవాల్సి ఉందని తెలిపారు. ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఇంజినీర్ జివి.ప్రసాద్ మాట్లాడుతూ గత సీజన్‌లో ఇళ్ల నిర్మాణంలో జిల్లాను ముందంజలో ఉంచారని, అదేవిధంగా రెండో విడతలోనూ ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని సకాలంలో పూర్తిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఒ బి.శివన్నారాయణరెడ్డి, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, డిఇ వెంకటరమణ, సంబంధిత జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

సంస్కరణోద్యమంలో ఉద్దరాజు రామం

రామం వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

సంస్కరణోద్యమంలో కమ్యూనిస్టు నేత ఉద్దరాజు రామం అందించిన సేవలు అమోఘమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, జిల్లాలో సిపిఎం నిర్మాత, మాజీ ఎంపీ ఉద్దరాజు రామం వర్థంతి సభ స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం రామం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బలరాం మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో, గ్రంథాలయోద్యమంలో, సామాజిక న్యాయం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా సంఘసంస్కరణోద్యమంలో ఉద్దరాజు రామం జిల్లాలో, రాష్ట్రంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. రామం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరని, జిల్లాలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, కార్యదర్శిగా, అఖిల భారత కిసాన్ సభకు అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. 1957-62 మధ్య ఎంపీగా ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తారన్నారు. 1964లో సిపిఎం ఏర్పడిన తర్వాత రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా, రాష్ట్ర నాయకులుగా పని చేశారన్నారు. జిల్లాలో జరిగిన కాళీపట్నం రైతాంగ ఉద్యమంలో పేదల పక్షాన నిలబడి కృషి చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంటలకు మద్దతు ధర కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఉద్దరాజు రామం పోరాటం, ఉద్యమ స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజా, రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, నేతలు ఎం.వైకుంఠరావు, బొక్కా సత్యనారాయణ, చెల్లబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ఉండి నియోజకవర్గంలో అభివృద్ధి జాడేది

వైసిపిపై విరుచుకుపడ్డ ఎంఎల్ఎ రామరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

ఉండి నియోజకవర్గంలో అభివృద్ధి జాడ ఎక్కడా కన్పించడం లేదని, దీనిపై దృష్టి పెట్టని వైసిపి తనపై ఆరోపణలు చేయడం తగదని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు ఘాటుగా విమర్శించారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధికి తామేమి చేశామో, ప్రస్తుతం మీరేం చేశారో బహిరంగ చర్చకు తాను ఎక్కడికైనా వస్తానని సవాలు విసిరారు. గొల్లలకోడేరులో మాజీ సర్పంచి గాదిరాజు సూర్యనారాయణరాజు, టిడిపి గ్రామాధ్యక్షులు కమ్మిలి రాంబాబు ఆధ్వర్యంలో 'ఇంటింటా టిడిపి, ఇంటింటా మన రాంబాబు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి, జనసేన అధికారంలోకి వస్తే అందించే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ రామరాజు మాట్లాడుతూ గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో తాగునీటి పథకాలకు రూ.103 కోట్లు నియోజకవర్గానికి తీసుకొస్తే వైసిపి పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తన సొంత గ్రామంలో వైసిపి రోడ్డు వేసినట్టు గొప్పలు చెప్పుకుంటుందని, రూ.28 కోట్లతో రోడ్ల అభివృద్ధికి టిడిపి హయాంలో చర్యలు చేపడితే వైసిపి రూ.25 కోట్లు ఆపి కేవలం రూ.3 కోట్లతో చేపట్టడం సిగ్గుచేటని అన్నారు. ఆకివీడు పంచాయతీలో తాము సెంటున్నర చొప్పున పట్టాలిస్తే మీరు సెంటు చొప్పున ఇచ్చారని ఎద్దేవా చేశారు. మద్యం ద్వారా రూ.5 వేల కోట్లు వచ్చే ఆదాయాన్ని నేడు రూ.30 వేల కోట్లకు పెంచారని, దీన్ని మద్యపానం నిషేధం అంటారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 2019లో మంజూరైన మహాదేవపట్నం-గొల్లలకోడేరు, మహాదేపట్నం-వెలివర్రు, గుమ్ములూరు-అప్పారావుపేట, కలవపూడి-మామిడిపల్లి, ఆకివీడు బైపాస్ రహదారుల నిర్మాణాలను ఇప్పటి వరకు చేపట్టలేకపోయారని విమర్శించారు. ఎంతో కష్టపడి కోపల్లె వంతెనకు నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టర్లు ముందుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కలవపూడి పిహెచ్‌సి సెంటర్ పరిస్థితీ ఇదే విధంగా ఉందన్నారు. ఈ పనులన్నీ పూర్తిచేసి చర్చకు రావాలని ఆయన సవాలు విసిరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దెందుకూరి ఠాగూర్‌కోటేశ్వరరాజు, మాజీ సర్పంచి సూర్యనారాయణరాజు, నాయకులు కామన రాంబాబు, చింతలపాటి శివనాగరాజు, సంబలదీని వెంకటేశ్వరరావు, వీరవల్లి వెంకటలక్ష్మి, శ్రీను, కొండపలి ఏసురత్నం, వనం వెంకటేష్, అశోక్, అప్పారావు, పాలా వెంకట చలపతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామరాజు

విద్యార్థులతో మాట్లాడుతున్న సురేష్

అర్ధాకలితో హాస్టల్ విద్యార్థులు

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా ప్రతినిధి తెన్నేటి సురేష్

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదివించే స్థోమత లేక తమ చిన్నారులను తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చేరుస్తున్నారని, అయితే ఆ వసతి గృహాలు కాస్తా.. సంక్షోభ వసతి గృహాలుగా తయారయ్యాయని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా ప్రతినిధి, రాష్ట్ర దళిత నాయకుడు తెన్నేటి సురేష్ మాదిగ అన్నారు. పట్టణంలోని 19వ వార్డు రాయపేటలో ఉన్న ప్రభుత్వ బిసి బాలుర వసతిగృహం నెంబర్-2ను మంగళవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'నా ఎస్‌సి, నా బిసి, నా మైనారిటీ' అని ఊదరగొట్టే సిఎం జగన్ కనీసం ఆ విద్యార్థుల సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు కడుపు నిండా తిండి పెట్టకపోవడం బాధాకరమన్నారు. గత మార్చి నుండి నిధులు రాకపోవడం సిగ్గుచేటన్నారు. అన్ని నెలలుగా నిధులివ్వకపోతే సిబ్బంది వసతి గృహలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తక్షణం సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూను బట్టి నిధులు పెంచాలని, కొన్ని నెలలుగా విడుదల కాని నిధులు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రజాసంఘాలను కలుపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

క్రీడా పోటీలకు 9 మంది ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జాతీయస్థాయిలో వివిధ యూనివర్సిటీల మధ్య జరిగే ఇంటర్ యూనివర్సిటీ, సౌత్‌జోన్ పోటీలకు జెఎన్‌టియు కాకినాడ తరపున ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు చెప్పారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకష్ణ నిషాంత్ వర్మ అభినందించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.హరిమోహన్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ విభాగంలో పి.రక్షిత, తేజస్వి, వాలీబాల్ విభాగంలో కె.వికాస్‌బాబు, జై.మానస, హ్యాండ్‌బాల్ విభాగంలో బి.చైతన్యలహరి, ఆర్.అఖిలశ్రీవల్లి, ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్‌బాల్ పోటీలకు పి.రిషిక విజయ సాహితీవర్మ, షేక్ నిషా, జి.శ్రీనివాసరావు ఉన్నారన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ సెంట్రల్ జోన్‌లో ఎన్నో విజయాలు సాధించిన తమ కళాశాల విద్యార్థులు సౌత్‌జోన్‌లో కూడా మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, జెఎన్‌టియుకెకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు జి.సారిక, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో యాజమాన్యం

నేడు నారాయణపురం కాలేజీలో కరాటే పోటీలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పురుషులు, మహిళల కరాటే పోటీలు ఈనెల 29 న జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు తెలియజేశారు. పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఏలూరు ఆర్‌డిఒ ఎస్‌కెఎన్.ఖాజావలీ, తహశీల్దార్, ఎంపిడిఒ, అధ్యాపక సిబ్బంది మంగళవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ కరాటే పోటీలు విద్యార్థుల శారీరక, మానసిక ఉన్నతికి తోడ్పడతాయని, స్వీయ రక్షణకు కరాటే మారుపేరని అన్నారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజా మేరిసన్ బాబు మాట్లాడుతూ 29న పోటీలతో పాటు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ కరాటే మహిళ, పురుషుల జట్ల ఎంపిక జరుగుతుందని, ఎంపిక చేసిన పురుషుల జట్టు భోపాల్ యూనివర్సిటీలో డిసెంబర్ 5వ తేదీన జరిగే సౌత్ జోనల్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో, మహిళల జట్టు ఢిల్లీలో జరిగే పోటీలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుపై

సర్వత్రా ఆగ్రహం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒంటెద్దుపోకడ నిర్ణయాలతో ఇటీవల కాలంలో ఏజెన్సీ గ్రామాల మధ్య నేవి ఆయుధ యుద్ధ సామగ్రి డిపోలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారిక ప్రకటనలు బయటకు రావడంతో ఏజెన్సీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. యుద్ధ సామగ్రి డిపోలను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయొద్దని వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 1160 ఎకరాల భూమిలో ఆయుధ యుద్ధ సామగ్రి డిపో ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శరవేగంగా సర్వేలు సైతం పూర్తి చేయడంతో ఏజెన్సీ వాసులు ఆందోళన చెందుతున్నారు. 'మా భూముల్లో మాకు తెలియకుండా ఆయుధ యుద్ధ సామగ్రి డిపోలను ఏ విధంగా ఏర్పాటు చేస్తారు.. ఏజెన్సీ గ్రామాల్లో పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే ప్రజాభిప్రాయం, గ్రామ సభ తీర్మానాలు ఉండాలి.. కానీ అలాంటివి ఏమీ లేకుండా ఏకపక్ష నిర్ణయాలతో పనులు ఎలా చేస్తారు' అంటూ ప్రభుత్వాల తీరుపై మండిపడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే గ్రామసభలు నిర్వహించి, పిసా కమిటీ తీర్మానాలు చేస్తే తప్ప ముందుకు సాగడానికి వీలులేదు.. కానీ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి కేంద్రంలోని మోడీ సర్కార్, రాష్ట్రంలోని వైసిపి వ్యవహరిస్తున్న తీరుపై అవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా గ్రామ పంచాయతీలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు.

పీసా కమిటీ మొత్తం పూర్తి వ్యతిరేకం

పాయం శ్రీను, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్, మడకవారిగూడెం

మా పంచాయతీలో పిసా కమిటీ తీర్మానాలు, గ్రామ సభ తీర్మానాలు ఏమీ చేయకుండ ఆయుధ యుద్ధ సామగ్రి డిపో ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెవెన్యూ అధికారులకు ఆదేశాలివ్వడం బాధాకరం. యుద్ధ సామగ్రి డిపోలకు మేమంతా పూర్తి వ్యతిరేకం. మా ప్రమేయం లేకుండా ఆ పరిశ్రమను ఏర్పాటు చేయాలని చూస్తే ఖచ్చితంగా అడ్డుకుంటాం.

కనీసం గ్రామసభ కూడా పెట్టలేదు

కుంజా పార్వతి, వంకవారిగూడెం సర్పంచి

మా గ్రామంలో డిపో ఏర్పాటుపై ఎలాంటి తీర్మానం గానీ, గ్రామసభ గాని ఏర్పాటు చేయలేదు. ఆయుధ సామగ్రి డిపో కూడ మా పంచాయతీలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తున్నట్లు అధికారిక ప్రకటనల ద్వారా తెలిసింది. డిపోను పంచాయతీ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.

ఇక్కడ డిపో పెట్టడానికి వీల్లేదు

మడం శేషగిరిరావు, దాట్లవారిగూడెం

మా పంచాయతీ పరిధిలో నేవి ఆయుధ యుద్ధ సామగ్రి డిపో ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయి. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ పెట్టనివ్వబోము. మా ప్రమేయం లేకుండా పెట్టాలని చూస్తే మా ప్రాణాలైనా ఇస్తాం కానీ, డిపో మాత్రం పెట్టనివ్వబోము.



మాట్లాడుతున్న పొగాకు పూర్ణ

మహిళల అభ్యున్నతికి ఐద్వా కృషి

పాలకొల్లు:మహిళల అభ్యున్నతికి ఐద్వా కృషి చేస్తోందని ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ తెలిపారు. ఐద్వా జిల్లా కమిటీ సమావేశం పాలకొల్లు సమతా మహిళా భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి కేతా పద్మజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారంలో ముఖ్య భూమిక పోషిస్తున్న మహిళా సంఘం 1938లో కృష్ణా జిల్లాలోని స్వతంత్ర ఉద్యమంలో భాగంగా ప్రారంభమైందని తెలిపారు. మహిళల హక్కులకు గౌరవం ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి 2029 వరకు సమయం తీసుకుంటామంటున్న బిజెపికి పట్టం కట్టాల్సిన అవసరం లేదన్నారు. స్త్రీలపై జరిగే సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడంలో ఐద్వా ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, మహిళా, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి ఐద్వా కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జి.కాసులు, సిహెచ్.వరలక్ష్మి, హేమలత, సరోజిని, యశోద, ఎస్.ఉదయ కుమారి, సుగుణ రోజామణి పాల్గొన్నారు.

ఎన్ఇపితో విద్యార్థులకు అన్యాయం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్దిరాజు

భీమవరం:కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పట్టణ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొచ్చి విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. మహిళలపై లైంగిక దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణకు ఉన్న పటిష్టమైన చట్టాలు అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్.పవన్ బి.గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు టి.ప్రసాద్, జిల్లా నాయకులు జె.శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

అన్నాక్యాంటీన్ వద్ద అన్నదానం

తాడేపల్లిగూడెం:పేదల కడుపు నింపడం కోసం ఆనాడు తమ ప్రభుత్వం హయాంలో అన్నా క్యాంటీన్లు నిర్వహించామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి స్పష్టం చేశారు. ఉండి నియోజకవర్గం కలిగొట్ల గ్రామానికి చెందిన సోడదాసి కిషోర్ కుమార్ లలితా కుమారి దంపతుల 7వ పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మంగళవారం స్థానిక తాలూకా ఆఫీస్ సెంటర్లో అన్నా క్యాంటీన్ వద్ద 68వ వారం ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన తరగతుల వారికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, వాడపల్లి సుబ్బరాజు, వట్టూరి రాంబాబు, పీతల బుచ్చిబాబు పాల్గొన్నారు.

ప్రజల అవసరాల మేరకే పాలన : పివిఎల్

పాలకోడేరు:ప్రజల అవసరాలు తెలుసుకుని, దానికనుగుణంగా నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో మంజూరైన రూ.20 లక్షలతో గొరగనమూడిలో పెద్దపేట, చిన్నపేట, పాలెంలో నిర్మించిన మూడు సీసీ డ్రెయిన్లను మంగళవారం పివిఎల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి జగన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూపతి రాజు చంటి రాజు సర్పంచులు గొట్టుముక్కల శివాజీరాజు, బోళ్ల శ్రీనివాస్, చెల్లబోయిన పాపారావు, గుండు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యోగా పోటీలకు కెజిఆర్ఎల్ విద్యార్థి

భీమవరం రూరల్:వచ్చే నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ చెన్నయ్‌లో జరిగే జాతీయ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ యోగా పోటీలకు తమ విద్యార్థి ఎంపికయ్యాడని కెజిఆర్ఎల్ ఫార్మసీ కళాశాల ఫార్మశీ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఇ.సాయిరామ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న సాయిరామ్ భీమవరం నుంచి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యోగా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రిన్సిపల్ డి. రాఘవ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, అధ్యాపకులు అభినందించారు.

చిరస్మరణీయులు జ్యోతిరావు పూలే

ప్రజాశక్తి - ఆచంట

బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడిన మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పితాని సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, నాయకులు బీర నరసింహమూర్తి, కేతా మురళి, జక్కంశెట్టి సత్యనారాయణ, దొంగ నాగార్జున, చిలుకూరి సీతారాం, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉండి : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కెవిపిఎస్ ఆధ్వర్యంలో పాందువ్వ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ సభ్యులు జి.కాసులు, వై.లక్ష్మణరావు, ఎం.వినయ్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

ఆచంట (పెనుమంట్ర): జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో బ్రాహ్మణచెరువులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ మాట్లాడుతూ కుల వివక్షను ఎదుర్కొంటున్న వారికోసం అనేక పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో గంటి ఆంజనేయులు, బొంతు శ్రీను, బి.నాగేశ్వరరావు, కె.హనుమంతు, కె.శ్రీరామచంద్ర పాల్గొన్నారు.మార్టేరు సెంటర్లో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పంచ గ్రామ బిసి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బిసి నియోజకవర్గ జెఎసి కన్వీనర్ కడలి సుబ్రహ్మణ్యం, నరసాపురం పార్లమెంటరీ బిసి దేవాంగ, టిడిపి సాధికారిక సమితి కన్వీనర్ రుబ్బి భాస్కరరావు, కట్టా బాలాజీ వనకుమార్ పాల్గొన్నారు.

ఆచంట : జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పితాని

మొగల్తూరు : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే అని ఆల్ ఇండియా బిసి ప్రజా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కండిబోయిన సుబ్రహ్మణ్యం అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్, పంచాయతీ కార్యాలయ సమీపంలో పూలే విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శిలబోయిన సుబ్బారావు, నరసాపురం నియోజకవర్గ అధ్యక్షులు మల్లాడి వెంకటేశ్వరరావు, మొగల్తూరు మండల కోశాధికారి రాయుడు కృష్ణారావు పాల్గొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అన్నారు. మొగల్తూరులో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వాని ఏడుకొండలు, పి.రాంబాబు, కొల్లాటి భోగరాజు పాల్గొన్నారు

గణపవరం : సామాజిక విలువలు వర్ధిల్లడానికి సమానత్వ సాధనకు కృషి చేసిన జ్యోతిరావు పూలే ధన్యజీవులని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసు బాబు అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన జ్యోతిరావు పూలే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని కెవిపిఎస్ మండల కార్యదర్శి చిన్నం చిన్న నాగేశ్వరరావు అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా జల్లి కాకినాడలో జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచి బి.చిన్న రంగారావు మాట్లాడుతూ అంటరానితనంపై బాల్యం నుండి పోరాటం చేసిన మహాయోధుడు పూలే అన్నారు. కార్యక్రమంలో పంపన శ్రీనివాసరావు, పాలా మాణిక్యాలరావు, రాంబాబు, గూడూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకొల్లు : జ్యోతిరావు పూలే వర్ధంతి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి, కెనాల్ రోడ్డులోని జాతీయ నాయకుల విగ్రహాల వద్ద ఉన్న పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బోనం వెంకట్రావు, వై.నామగిరి, కొలుకులూరి అర్జున్‌రావు పాల్గొన్నారు.



మోషేనురాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్‌ఎ శ్రీనివాస

ఘనంగా మోషేనురాజు పుట్టినరోజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, అభిమానులు మధ్య మోషన్ రాజు కేక్ కట్ చేశారు. ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మోషన్‌రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, జాతీయ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజమాలతో సత్కరించారు.

ఉండిలో అన్న సమారాధన

ప్రజాశక్తి - ఉండి

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జనసేన మండల అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉండి మెయిన్ సెంటర్లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు పాల్గొన్నారు. అన్న సమారాధనలో సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు.

బాధ్యతలు చేపడుతున్న శివన్నారాయణ

యలమంచిలి ఎస్ఐగా శివన్నారాయణ

ప్రజాశక్తి - పాలకొల్లు, యలమంచిలి

పాలకొల్లు సర్కిల్‌లోని యలమంచిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కాకి శివన్నారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన నూజివీడు పట్టణ ఎస్ఐగా పనిచేస్తూ యలమంచిలి బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన జెఎన్‌వి.ప్రసాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నూతన ఎస్ఐను సిబ్బంది, మండల ప్రముఖులు అభినందించారు.

'8న సిఎం సభను విజయవంతం చేయాలి'

భీమవరం రూరల్:ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చే నెల 8వ తేదీన భీమవరం వస్తున్న నేపథ్యంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పట్టణ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన నిధులను ముఖ్యమంత్రి ఈ సభ నుంచి విడుదల చేస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 కి ముందు రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన నవరత్న పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులతో పాటు, విద్యార్థులు, ప్రజలు కూడా పాలుపంచుకోవాలన్నారు. డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీన భీమవరంలో జరిగే బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మేడిది జాన్సన్, గాదిరాజు సుబ్బరాజు, గ్రంధి రవితేజ, కామన నాగేశ్వరరావు, గూడూరి ఉమాబాల, తోట భోగయ్య పాల్గొన్నారు.

ఎబిఎస్‌వికెలో ఉచిత వైద్య శిబిరం

భీమవరం రూరల్:భీమవరం మెంటేవారి తోట అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రంలో మంగళవారం గుండెవైద్య నిపుణులు డాక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. ప్రతినెలా ఆఖరి మంగళవారం ఈ క్యాంపు జరుగుతుందని వసుధ పౌండేషన్ కో ఆర్డినేటర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఈ క్యాంపు పేద కుటుంబాలకు చెందిన చిన్నపిల్లలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ క్యాంపులో గుండె ఆపరేషన్ అవసరమైన పిల్లలకు చికిత్స ఉచితంగా అందించడమే లక్ష్యంగా వసుధ ఫౌండేషన్, ఎస్ఎల్‌జి ఆసుపత్రి, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం వారు సేవలందిస్తున్నారని, ఆ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం 32 మంది చిన్నారులకు 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు.

చిన్నారులతో వసుధ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు, డాక్టర్ విక్రమ్

బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

లింగ వివక్ష, మహిళా సాధికారత సమస్య ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.కృష్ణకుమారి అన్నారు. సోమరాజు ఇల్లింద్రపర్రులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ఐసిడిఎస్, హెల్త్, ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థిలకు సమస్యలు ఎదురైతే 1098కు ఫోన్ చేస్తే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండి : ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి.సాయి చంద్ర ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. మంగళవారం చెరుకువాడ పెదపేటలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ సాయి చంద్ర మాట్లాడుతూ బాలికలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

కిషోర్‌ను సత్కరిస్తున్న వైఎన్ కళాశాల యాజమాన్యం

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి - నరసాపురం

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, ఏలూరు డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ దూలం కిషోర్ సూచించారు. స్థానిక వైఎన్ కళాశాలలో ఇన్నోవేషన్స్ అండ్ ఎంట్రీప్రేన్యూర్ డెవలప్మెంట్ సెంటర్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఐ, ఐఐ ఆధ్వర్యంలో ఎంట్రీప్రేన్యూర్ స్కిల్స్, కెరీర్ బిల్డింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓర్పుతోనే విజయం వస్తుందని తెలిపారు. ఏకాగ్రతతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా సెల్‌ఫోన్లతో సమయాన్ని గడుపుతున్నారని, అలా కాకుండా పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకొని మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ప్రాక్టీస్‌తోనే విజయం సాధ్యం అన్నారు. మన శక్తి సామర్థ్యాలను అంచనా వేసుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ గంధం రామకృష్ణ, హెచ్ఆర్‌డి సెంటర్ డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బెజవాడ వెంకటరత్నం, సామాజిక సేవా విభాగ కో-ఆర్డినేటర్ బిఎన్ఎన్‌వి.ప్రసాద్, ఇంగ్లీష్ విభాగం హెడ్ సిహెచ్.సోమేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - ఆచంట

రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఓడించడానికి ప్రజలంతా సిద్ధం కావాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. భవిష్యత్ గ్యారెంటీ, నియోజకవర్గ చర్చ వేదిక టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం పెదమల్లం, కోడేరు గ్రామాల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు వైసిపి హయాంలో నిరుద్యోగ సమస్య, రోడ్లు, డ్రెయినేజీ, గృహ నిర్మాణంలో అవకతవకలు, ధరల పెరుగుదల, కరెంటు ఛార్జీలు, ఇసుక దోపిడీ వంటి అంశాలపై మాట్లాడారు. అనంతరం పితాని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితుల హత్యలు, స్కీముల రద్దు, కార్యకర్తలపై వేధింపులు ఎక్కువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌సి కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో దళితులంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యు.సురేష్‌బాబు, మండల అధ్యక్షులు కేతా మీరయ్య కార్యదర్శి ఏడిద శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి ఎర్ర గొప్పల నాగరాజు పాల్గొన్నారు.

పాలకొల్లు :సిఎం జగన్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలేనని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలోని 3వ వార్డులో జరిగిన టిడిపి, జనసేన కూటమి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో నిమ్మల పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్తుంటే ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు చెబుతున్నారన్నారు. ఓ మహిళకు చేయూత పథకం కింద రూ.15 వేలు ఒక ఏడాది ఇచ్చి ఇల్లుందని తీసేశారని తెలిపారు. రెండు మీటర్లు ఉన్నాయని వృద్ధులకు పింఛన్లు కూడా తీసేశారని తెలిపారు. ఇలా ప్రతి ఇంట్లో ప్రజలు ఆవేదన వెళ్లబుచ్చుతున్నారన్నారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. ముందుగా ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కింద లబ్ధి చేకూరే పథకాల గురించి వివరించారు.

ఆచంటలో డస్టుబిన్లు అందజేత

ఆచంట:సంపూర్ణ పారిశుధ్య నిర్వహణను విధిగా అమలు చేసేందుకు గ్రామంలో డస్ట్ బిన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ప్రజలకు డస్ట్‌బిన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్ల నుంచి ఈ డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్తను సేకరించి నేరుగా డంపింగ్ యార్డుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి అడ్డాల పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి జి.నరసింహారావు పాల్గొన్నారు.

శశిలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటు

ఉండి:సరస్వతీ దేవి విగ్రహాన్ని తమ పాఠశాలలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని శశి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఖండాపు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు చదువుతోపాటు విద్యకు మూలమైన సరస్వతీ దేవి గురించి తెలియజేయాలని ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఖండాపు నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రశంసించేలా రాష్ట్రాభివృద్ధి'

పోడూరు:మండలంలోని పి.పోలవరం, జిన్నూరు గ్రామ సచివాలయాల పరిధిలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచులు కుచ్చర్లపాటి పద్మనాభరాజు, జమ్ము బేబీ మహాలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి.సుమంగళి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి పెద్దిరాజు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో దేశమంతా ప్రశంసించేలా రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. గత సర్కారుకు వైసిపికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ డిటిడిసి బాబు, మృత్యుంజయరావు, శంకర్ పాల్గొన్నారు.

పెనుగొండ : ములపర్రులో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సచివాలయం వద్ద ఎంపిపి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి మద్రి రాజేశ్వరి, దంపనబోయిన బాబూరావు నల్లిమిల్లి బాబీరెడ్డి, సాక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 113/2013 ఇన్ ఓ.ఎస్. నెం. 139/2009

బిట్వీన్:
గర్లపాటి కృష్ణమూర్తి -డిక్రీ హోల్డర్
మరియు
చారుగుళ్ల సుబ్బరాజు & వగైరా
-జడ్జిమెంట్ డెటార్సు

పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 14-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

వాది తరఫు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:

ఐటమ్ నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు

ఐటమ్ నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు

ఐటమ్ నెం.3: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-

ఐటమ్ నెం.4: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-

ఐటమ్ నెం.5: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-

ఐటమ్ నెం.6: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-

ఐటమ్ నెం.7: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-

1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం
అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-

అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 148/2013 ఇన్ ఓ.ఎస్. నెం. 81/2007

బిట్వీన్:
పువ్వాడ రామాంజనేయులు (డైడ్) -డిక్రీ హోల్డర్
అండ్ వగైరా
మరియు
చిట్లూరి పురుషోత్తం (డైడ్), వగైరా
-జడ్జిమెంట్ డెటార్సు

పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 14-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

వాది తరఫు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:

ఐటమ్ నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు

ఐటమ్ నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు

ఐటమ్ నెం.3: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-

ఐటమ్ నెం.4: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-

ఐటమ్ నెం.5: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-

ఐటమ్ నెం.6: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-

ఐటమ్ నెం.7: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-

1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం
అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-

అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు